# ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం 1900-1950 : భాగం - II

పాఠం 14

## కీలక భావనలు

- **జార్:** రష్యా చక్రవర్తి.
- **డ్యూమా:** రష్యా జాతీయ అసెంబ్లీ (పార్లమెంట్)
- **రష్యా:** రెండు ఖండాలలో అనగా ఐరోపా, ఆఫ్రికా ఖండాలలో విస్తరించింది.

  జనాభాలో మూడవ దేశం.
- **నికొలాస్ II:** రష్యా చివరి జార్.

  రష్యా విప్లవం నాటి రష్యా చక్రవర్తి.
- **మార్చి విప్లవం:** 1917 మార్చి 8న సెయింట్ పీటర్స్ బర్గ్ నగరంలో పది వేల మహిళలు "రొట్టె, శాంతి" కావాలని చేపట్టిన నిరసనను మార్చి విప్లవం అందురు.
- **అక్టోబర్ విప్లవం:** దీనినే సోషలిష్టు విప్లవం అని, కమ్యూనిష్టు విప్లవం అని, బొల్షివిక్ విప్లవం అని పిలుస్తారు. ఈ విప్లవం 1917 అక్టోబర్ లో జరిగింది. ఈ విప్లవం ఫలితంగా రష్యాలో కమ్యూనిష్టు ప్రభుత్వం ఏర్పడింది.
- **సోవియట్లు:** మొదటి ప్రపంచ యుద్ధంలో రష్యా పాల్గోవటాన్ని వ్యతిరేకిస్తూ సైనికులు, పారిశ్రామిక కార్మికులు, గ్రామీణ ప్రాంత ప్రజలుతో ఏర్పడిన సంఘాలనే సోవియట్లు అందురు.
- **బొల్షివిక్కులు:** రష్యా కమ్యూనిష్టు పార్టీలో లెనిన్ నాయకత్వంలోని వర్గమే బొల్షివిక్కులు.
- **USSR:** Union of Soviet Socialist Republic (సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్కుల సమాఖ్య). ఇది 1924లో ఏర్పడింది.
- **వ్లాడిమిర్ లెనిన్:** ఇతను బొల్షివిక్కుల నాయకుడు.
- **స్టాలిన్:** ఇతను సోవియట్ రష్యాను బలమైన ఆర్థిక శక్తిగా మలిచారు.

  1928 లో రష్యాలో పంచవర్ష ప్రణాళికలను ప్రవేశపెట్టారు.

  వ్యవసాయ రంగంలో "ఉమ్మడి క్షేత్రాలు" అనే విధానాన్ని ప్రవేశపెట్టారు.

www.digitalsocialteacher.in

- **కొమిన్ టర్న్:** ఇది కమ్యూనిష్టు దేశాలతో ఏర్పడిన సమాఖ్య.
- **యానిమల్ ఫాం:** కమ్యూనిష్టు ప్రభుత్వం రష్యా విప్లవంలోని ఆదర్శాలను ఎలా నీరుకార్చారో ఈ గ్రంథంలో "జార్జ్ ఆర్వెల్" రాసారు.
- **తీవ్ర మాంద్యం:** 1929-1939 మధ్య కాలంలో వస్తువుల డిమాండ్ పడిపోవటం వలన ధరలు పడిపోయి ఆర్థిక పరిస్థితి క్షీణించడాన్నే తీవ్ర ఆర్థిక మాంద్యం అందురు. ఈ కాలంలో ఉపాధి తగ్గి నిరుద్యోగం పెరిగిపోయింది.
- **జె.ఎం.కీన్స్:** ఆర్థిక మాంద్య కాలంలో "ప్రభుత్వం" పెట్టుబడి పెంచి ఉపాధి కల్పించటంలో ముఖ్య పాత్రపోషించాలని ఈయన పేర్కొన్నారు.
- **కొత్త ఒప్పందం:** ఆర్థిక మాంద్యానికి గురైన వారికి పునరావాసం, ఆర్థిక సంస్థల సంస్కరణ, ఆర్థిక పరిస్థితి తిరిగి కోలుకోవటానికి చర్యలును చేపట్టాడానికి నాటి అమెరికా అధ్యక్షుడు రూస్ వెల్ట్ ప్రవేశపెట్టిన విధానమే —కొత్త ఒప్పందం (న్యూ డీల్)
- **జర్మనీపై ఆర్థికమాంద్య ప్రభావం:** జర్మనీ ఆర్థిక మాంధ్య ప్రభావానికి ఎక్కువ గురైనది. ఉత్పత్తి తగ్గి, నిరుద్యోగిత 60 లక్షలకు చేరింది. జర్మనీ వీధులలో పురుషులు "ఏ పని చేయటానికైనా సిద్ధం" అనిరాసి ఉన్న కార్డులు మెడలో తగిలించుకొని కనపడేవాళ్ళు.
- **రష్యా పై ఆర్థిక మాంధ్య ప్రభావం:** పంచవర్ష ప్రణాళికలను అమలు చేయటం వలన, బాహ్య ప్రపంచంతో వాణిజ్య సంబంధాలు లేకపోవటం వలన రష్యా ఆర్థిక మాంధ్యం ప్రభావానికి గురుకాబడలేదు.
- **వైమర్ గణతంత్రం:** నవంబర్ 9, 1918 న జర్మనీ వైమర్ గణతంత్ర రాజ్యంగా ప్రకటించబడింది.
- **ఎనేబ్లింగ్ యాక్ట్:** 1933 మార్చి 24న ఈ చట్టం అమలులోకి వచ్చింది. ఈ చట్టంతో జర్మనీ లో హిట్లర్ నియంతృత్వ ప్రభుత్వం ఏర్పడింది.
- **స్టార్మ్ ట్రూప్స్:** జర్మనీలో ఆకు పచ్చ యూనిఫాంలో ఉన్న పోలీసు సిబ్బంది.
- **గెస్టాపో:** జర్మనీలో హిట్లర్ ఏర్పరిచిన రహస్య పోలీసు బృందం.
- **వోక్స్ వాగెన్:** ప్రజల కారు(జర్మనీ)
- **GDR:** జర్మన్ గణతంత్ర ప్రజాస్వామ్యం
- **FRG:** జర్మన్ గణతంత్ర సమాఖ్య
- **డైట్:** జపాన్ పార్లమెంట్
- **సోషలిజం:** ఉత్పత్తికారకాలు ప్రభుత్వ ఆధీనంలో ఉండాలని తెలియజెప్పిన భావనను "సోషలిజం" అందురు.
- **కమ్యూనిజం:** ప్రభుత్వ అధికారం శ్రామికుల చేతులో ఉండాలని తెలియజెప్పే భావనే "కమ్యూనిజం".
- ఆధికార కేంద్రీకరణ: ప్రభుత్వ అధికారం మొత్తం ఒకే వ్యక్తి దగ్గర కేంద్రీకృతం కావటాన్ని ఆధికార కేంద్రీకరణ అందురు.

- **భూముల ఏకీకరణ:** రష్యాలో స్టాలిన్ కాలంలో చిన్న చిన్న వ్యవసాయ కమతాలును ఏకీకరణ చేసి పెద్ద వ్యవసాయ కమతాలుగా మార్చి యంత్రాలు ద్వారా వ్యవసాయం చేయటానికి అనువుగా మార్చడాన్ని భూముల ఏకీకరణ అందురు.
- **సంక్షేమ రాజ్యం:** ప్రజల శ్రేయస్సు ప్రధాన ధ్యేయంగా పనిచేసే దేశాన్ని సంక్షేమ రాజ్యం అందురు.

- **సిద్ధాంత బోధన:** ఒకే రకమైన ఆలోచనను నేర్పించటాన్ని సిద్ధాంత బోధన అందురు.
- **జాతి ఆధిపత్యం:** ఒక జాతి వేరొక మైనారిటీ జాతి పై అనిచివేసే ధోరణిని ప్రదర్శించటాన్ని జాతి ఆధిపత్యం అందురు.
- **మార్షల్ ప్రణాళిక:** రెండవ ప్రపంచ యుద్ధం తరువాత యూరప్ పునః నిర్మాణం కోసం అమెరికా ప్రవేశ పెట్టిన ఆర్థిక ప్రణాళికే మార్షల్ ప్రణాళిక.
- **యాల్టా సమావేశం:** ఈ సమావేశంలో చర్చిల్ (బ్రిటన్), రూస్ వెల్ట్ (అమెరికా), స్టాలిన్ (రష్యా) పాల్గొన్నారు.

## 2 & 4 మార్కుల ప్రశ్నలు

1. **సమానత్వం, స్వేచ్ఛ, సంపదలతో కూడిన ప్రపంచాన్ని నిర్మించటంలో సోవియట్ ప్రయోగం ఏమేరకు విజయం సాధించిందో అంచనా వేయండి. ఇటువంటి ప్రయోగాల కోసం వేలాదిమందిని చంపటం సమర్ధనీయమేనా? కమ్యూనిష్టు విధానాలపై వచ్చిన విమర్శలు ఏమిటి?**
   i. సమానత్వం, స్వేచ్ఛ, సంపదలతో కూడిన ప్రపంచాన్ని నిర్మించటంలో సోవియట్ ప్రయోగం చాలా వరకు విజయం సాధించింది. దీని వలన చాలా మంది భూమి లేని రైతాంగం భూమిని పొందారు.
   ii. కాని ఇటువంటి ప్రయోగాలు కోసం వేలాదిమందిని చంపటం సమర్ధనీయం కాదు.
   iii. ప్రతిపక్షాల అభిప్రాయాలకు ఎటువంటి అవకాశం ఇవ్వకుండా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారనే విమర్శ కమ్యూనిష్టు విధానాలపై, ప్రభుత్వాలపై కలదు.
2. **ఉన్నట్టుండి ఉద్యోగం కోల్పోయి, కొన్ని సంవత్సరాల పాటు ఉద్యోగం దొరకని కార్మికులుగా మిమ్మల్ని మీరు ఊహించుకోండి. మీ జీవితంలోని ఒక రోజు గురించి రాయండి.**
   i. ఉన్నట్టుండి ఉద్యోగం కోల్పోతే కొంత కాలం వరకు పొదుపు చేసిన డబ్బుతో జీవనం గడుపుతాను.
   ii. ఇంకా కొన్ని సంవత్సరాలు పాటు ఉద్యోగం దొరకపోతే అప్పులు పాలై కుటుంబ జీవనం గడపలేని పరిస్థితి ఏర్పడుతుంది.



www.digitalsocialteacher.in

3. పండించిన పంట ధర సగానికంటే తక్కువగా పడిపోయిన రైతుగా మిమ్మల్ని ఊహించుకొని, మీ స్పందనను రాయండి.

i. పండించిన పంట ధర సగానికంటే తక్కువగా పడిపోతే తీవ్ర నిరాశకు గురుకావల్సివస్తుంది.

ii. పెట్టిన పెట్టుబడి రాక అప్పులు పాలై, తరువాత పంట పండించటానికి పెట్టుబడి లేక అనేక ఆర్థిక సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది.

iii. కుటుంబ పోషణ కూడా కష్టమైపోతుంది.

iv. దీని వలన వ్యవసాయంపై మక్కువ తగ్గి, కూలీ పని చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది.

4. హిట్లరు సిద్ధాంతం, ఆర్థిక విధానాల ఫలితంగా రెండువ ప్రపంచ యుద్ధం సంభవించిందని ఎలా చెప్పవచ్చు?

i. హిట్లరు ప్రవేశపెట్టిన నాజిజం సిద్ధాంతం దురహంకారపూరిత జాతీయవాదాన్ని జర్మనీ ప్రజలలో రెచ్చగొట్టి వారిని యుద్ధానికి సంసిద్ధులను చేసింది.

ii. హిట్లర్ ఆర్థిక పునః నిర్మాణం కోసం హజాల్మర్ షాకిక్ ఆద్వర్యంలో చేపట్టిన చర్యలు ఒక వర్గం ప్రజల జీవన పరిస్థితులు మెరుగు పడటానికి తోడ్పడింది.

iii. దీని వలన హిట్లర్ జాత్యాహంకార విధానానికి తిరుగులేని మద్దతు లభించింది.

iv. ఇటువంటి పరిస్థితులలో హిట్లర్ అనుసరించిన దూకుడు విధానమే రెండువ ప్రపంచ యుద్ధానికి కారణమైనది.

5. భారతదేశంలో ఈనాడు సంక్షేమ రాజ్యంలోని ఏఏ అంశాలు అమలులో ఉన్నాయి?

భారతదేశంలో ఈనాడు సంక్షేమ రాజ్యంలోని ఈ దిగువ అంశాలు అమలులో ఉన్నాయి.

i. పేదవారికి ఉచిత వైద్య సేవలు

ii. పేదవారి పిల్లలకు ఉచిత పాఠశాల సదుపాయాలు.

iii. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

iv. అంగన్ వాడీ కేంద్రాలు

v. ప్రజా పంపిణీ వ్యవస్థ

vi. వృద్ధాప్య పింఛన్లు

vii. పేదలకు గృహ సదుపాయం

viii. వికలాంగులకు పింఛన్

6. జర్మనీ ప్రజల శత్రువులుగా హిట్లర్ యూదులను ఎందుకు ఎంపిక చేసుకున్నాడు?

యూదులు జర్మనీలో అల్ప సంఖ్యాకులు కావటం వలన జర్మనీ ప్రజల శత్రువులుగా హిట్లర్ యూదులను ఎంపిక చేసుకున్నాడు

www.digitalsocialteacher.in

7. **మొదటి ప్రపంచ యుద్ధం తరువాత రష్యా, జర్మనీ అనుభవాలను పోల్చండి. వాటిల్లో పోలికలు, తేడాలు ఏమిటి?**

   i. మిత్ర రాజ్య కూటమిలో ఉన్న రష్యా మొదటి ప్రపంచ యుద్ధం మధ్యలో నిష్క్రమించగా, జర్మనీ మొదటి ప్రపంచ యుద్ధంలో ఓటమిపాలయ్యింది.

   ii. మొదటి ప్రపంచ యుద్ధం తరువాత రష్యాలో కమ్యూనిష్టు ప్రభుత్వం ఏర్పడగా, జర్మనీలో వైమర్ రిపబ్లిక్ ఏర్పడింది.

   iii. రష్యా ప్రణాళికాయుతంగా అభివృద్ధి చెందగా, జర్మనీ ఆర్థిక మాంద్య ప్రభావానికి గురై అనేక సమస్యలను ఎదుర్కొన్నది.

8. **యుద్ధం, తీవ్ర మాంద్యం తరువాత జాతీయ అభివృద్ధికి అనేక నమూనాలు ముందుకు వచ్చాయి. వాటిని పేర్కొని, వాటి పరిమితులను కూడా పేర్కొనండి.**

   i. తీవ్ర మాంద్యాన్ని అధిగమించడానికి అమెరికాలో న్యూడీల్ విధానంలో భాగంగా నమూనాను అమలుచేయటం జరిగింది.

   ii. అదే విధంగా యుద్ధంలో నష్టపోయిన దేశాలను పున: నిర్మించటానికి అమెరికా మార్షల్ ప్రణాళికను అమలుచేసింది.

   iii. జర్మనీలో కీన్స్ నమూనాను అమలుచేయటం జరిగింది.

   iv. కాని, వీటి అమలులో కొన్ని పరిమితులు అనగా తమ సిద్ధాంతాలను పరోక్షంగా అమలుచేయటం జరిగింది.

9. **రష్యన్ విప్లవం ఆ సమాజంలో ఎన్నో మార్పులను తెచ్చింది. అవి ఏమిటి? వాళ్లు ఎదుర్కొన్న సవాళ్లు ఏమిటి?**

1917లో వచ్చిన రష్యన్ విప్లవం ఆ సమాజంలో ఎన్నో మార్పులను తెచ్చింది. వాటిని క్రింది విధంగా పేర్కొనవచ్చు.

   i. మార్చి విప్లవం ద్వారా రష్యాలో జార్ చక్రవర్తుల పాలన అంతమై ఉదారవాదుల, రాచరిక కుటుంబాల పాలన మొదలైంది.

   ii. లెనిన్ నాయకత్వంలో బోల్షవిక్ విప్లవం ఫలితంగా కమ్యూనిష్టు ప్రభుత్వ ఏర్పడి అనేక మార్పులను తీసుకువచ్చారు.

   iii. భూమి అంతటిని జాతీయం చేసి దానిని రైతులకు పంచిపెట్టడం, ధరలను నియంత్రించడం, కర్మాగారాలు, బ్యాంకులను జాతీయం చేయడం వంటి చర్యలు చేపట్టారు.

iv. 1924లో అధికారంలోకి వచ్చిన స్టాలిన్ 1928లో పంచవర్ష ప్రణాళికలను ప్రవేశ పెట్టి ప్రణాళికా బద్ధ ఆర్థిక అభివృద్ధిని సాధించాడు.

ఎదుర్కొన్న సవాళ్ళు:

i. మొదటి ప్రపంచ యుద్ధం నుండి మధ్యలో రష్యా విరమించటం వలన మిత్రరాజ్యాలు రష్యాలో ఏర్పడిన కమ్యూనిష్టు ప్రభుత్వాన్ని గుర్తించలేదు.

ii. భూముల జాతీయీకరణ సందర్భంగా పెద్ద భూస్వాములు వ్యతిరేకించగా హింస, మరణ శిక్షలు అమలు చేశారు.

iii. 1929-30 లో తీవ్ర కరువు సంభవించి చాలా మంది చనిపోయారు.

iv. వేగవంతమైన నిర్మాణాల వల్ల కార్మికుల జీవన పరిస్థితులు చాలా కష్టంగా ఉండేవి.

v. పౌరులకు సాధారణ ప్రజాస్వామిక స్వేచ్ఛ లేకుండా పోయింది.

**10. తీవ్ర మాంద్యముతో జర్మనీ ఎదుర్కొన్న సవాళ్ళు ఏమిటి ? నాజీ పాలకులు, హిట్లర్ వాటిని ఎలా ఉపయోగించుకున్నారు ?**

1929లో ఏర్పడిన తీవ్ర ఆర్థిక మాంద్యము వల్ల అన్ని దేశాలు కంటే ఎక్కువగా జర్మనీ ప్రభావితం అయింది.

జర్మనీ ఎదుర్కొన్న సవాళ్ళు:

i. పారిశ్రామిక ఉత్పత్తి 40 శాతానికి పడిపోయింది.

ii. అనేక మంది కార్మికులు ఉపాధి కోల్పోయారు. కొంత మంది వేతనాలు తగ్గాయి.

iii. నిరుద్యోగుల సంఖ్య 60 లక్షలకు చేరుకుంది.

iv. పురుషులు వీధులలో, ఏ పని చేయడానికైనా సిద్ధం అని రాసి ఉన్న కార్డులు మెడలో వేసుకొని కనబడేవాళ్ళు.

v. నిరుద్యోగులు పేకాట ఆడటం, నేరాలకు పాల్పడటం లాంటి దురలవాట్లకు గురయ్యారు.

vi. కరెన్సీ విలువ కోల్పోవడంతో మధ్య తరగతి ప్రజలు, చిన్న వ్యాపారులు కష్టాలకు లోనయ్యారు.

vii. వ్యవసాయ ఉత్పత్తుల ధరలు పడిపోవడం వల్ల రైతులు నష్టపోయారు.

viii. రాజకీయ అస్థిరత్వంతో ప్రభుత్వాలు కూలిపోయాయి.

ఈ పరిస్థితులను హిట్లర్ ఉపమోగించుకున్నతీరు:

i. పై పరిస్థితులను హిట్లర్, నాజీ పాలకులు తమకు అనుకూలంగా మలుచుకొని తమ ఉద్వేగ ప్రసంగాల ద్వారా ప్రజలను ఆకట్టుకున్నారు.

ii. ఒక బలమైన దేశాన్ని నిర్మిస్తానని, వర్సయుల్స్ ఒప్పందపు అన్యాయాన్ని రద్దుచేస్తానని, జర్మనీ ప్రజల గౌరవన్ని నిలబెడతానని హిట్లర్ చెప్పాడు.

iii. యువతకు పని కల్పించి వారికి బంగారు భవిష్యత్తును అందిస్తానని చెప్పాడు.

iv. బహిరంగ సభల ద్వారా ఉద్వేగ ప్రసంగాల తో ప్రజలను ఆకట్టుకొని జర్మనీలో హిట్లర్ అధికారంలోకి వచ్చాడు.

**11. నాజీ పాలనలో తీసుకొచ్చిన రాజకీయ మార్పులు ఏమిటి? ఒక బలమైన నాయకుడు ఉంటే చాలు దేశ సమస్యలు తీరి పోతాయని తరచు ప్రజలు వాదిస్తూ ఉంటారు. నాజీకి జర్మనీలో ఎదురైన అనుభవాల నేపథ్యంలో ఈ వాదనకు ఎలా స్పందిస్తారు?**

**నాజీ పాలనలో తీసుకొచ్చిన రాజకీయ మార్పులు**

i. రాజకీయాలలో ఒక కొత్తశైలిని హిట్లర్ ప్రవేశపెట్టాడు.

ii. పెద్ద ఎత్తున జన సమీకరణం చేయటంతో ఆచారాలు, అద్భుత దృశ్యాల ప్రాముఖ్యతను అతడు గుర్తించాడు.

iii. అతనికి ఉన్న మద్దతు తెలియ చెయ్యటానికి, ప్రజల మధ్య ఐకమత్యాన్ని పెంపొందించటానికి నాజీలు పెద్ద బహిరంగ సభలను ప్రదర్శనలను నిర్వహించ సాగారు.

iv. స్వస్తిక్ గుర్తుతో ఎర్ర జెండాలు, నాజీవందనం, ఉపన్యాసాల తర్వాత చప్పట్లు కొట్టడం వంటి మార్పులు తీసుకొచ్చారు.

v. కమ్యూనిజం పెట్టుబడి దారి విధానం రెంటింటినీ యూదుల కుట్రగా పేర్కొంటూ హిట్లర్ ప్రజల దృష్టిని ఆకర్షించాడు.

**ఈ విధంగా జర్మనీలు నాజీల నాయకుడుగా హిట్లర్ ఎదురులేని నాయకునిగా ఎదిగాడు.**

**ప్రతిస్పందన**

i. ఒక బలమైన నాయకుడు ఉంటే చాలు దేశ సమస్యలు తీరిపోతాయని తరచు ప్రజలు వాదిస్తూ ఉంటారు.

ii. నాజీ జర్మనీ విషయలలో ఇది ప్రారంభంలో విజయవంతమైనా తర్వాత హిట్లర్ యొక్క అహంకారంతో అది విఫలమైంది.

iii. బలమైన నాయకుడు ఉన్నంత మాత్రాన సరిపోదు. అందరిని కలుపుకొని పోయే మనస్తత్వం ఉండాలి.

iv. విదేశాంగ విధానంలో సరియైన అవగాహన ఉండి దేశానికి ఇతర దేశాల నుండి ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలి.

**12. తీవ్ర మాంద్యానికి కారణాల గురించి భిన్న వాదనలను పోల్చండి. వాటిల్లో దేనితో మీరు ఏకీభవిస్తారు? కారణాలు పేర్కొనండి.**

**తీవ్ర మాంద్యానికి కారణాల గురించి భిన్న వాదనలు.**

i. 1929 లో సంభవించిన తీవ్ర ఆర్థిక మాంద్యము 1939 వరకు కొనసాగింది.

ii. ఈ మాంద్యానికి కారణాల గురించి, దీనిని అధిగ మించడానికి గల మార్గాల గురించి, ఇది పునరావృతం కాకుండా చూసే విధానాల గురించి ఆర్థిక వేత్తలు, రాజకీయ నాయకుల మధ్య భిన్న వాదనలు ఉన్నాయి.

iii. ఈ రకమైన సంక్షోభాలు పెట్టుబడి దారీ విధానం వల్లనే సంభవిస్తాయని సోషలిజం ఏర్పాటుతోనే వీటిని నిర్మూలించగలమని మార్క్సిస్టు ఆర్థిక వేత్తలు అంటారు.

iv. J.M కీన్స్ లాంటి ఆర్థిక వేత్తలు ఆర్థిక విధానంలో ప్రభుత్వాలు ప్రభావ వంతంగా జోక్యం చేసుకోక పోతే మాంద్యానికి దారి తీస్తుంది అంటాడు.

v. ఆర్థిక స్థితి క్షీణించి, గిరాకీ క్షీణిస్తున్నపుడు ప్రభుత్వం నిధులు ఖర్చు చేసి ఉపాధిని కల్పించాలని, దీని వల్ల ప్రజలకు ఆదాయం సమకూరి మార్కెటులలో వస్తువులకు గిరాకీ ఏర్పాడుతుందని తద్వారా ఆర్థిక రంగం కోలుకుంటుందని కీన్స్ భావిస్తాడు.

ప్రశంస అభివందన:

**పై వాదనల్లో నేను J.M కీన్స్ వాదనతో ఏకీభవిస్తాను. ఎందుకంటే...**

i. ప్రైవేటు రంగంలో మాత్రమే ఉత్పత్తి, మార్కెట్ కేంద్రీకృతమై ఉంటే ఉత్పత్తి పరిమాణం పైన, ధరలపైన ప్రభుత్వ నియంత్రణ ఉండదు. దీని వల్ల ఎంత ఉత్పత్తి చేయాలో స్పష్టత లేకపోవడం వల్ల ఎక్కువ ఉత్పత్తి చేస్తే గిరాకీ లేక నష్టపోయే ప్రమాదం ఉంది.

ii. అలా కాక ప్రభుత్వ నియంత్రణ ఉంటే అవసరమైన మేరకు ఉత్పత్తి జరుగుతుంది. అంతే కాక నష్టపోయున సంస్థలకు ప్రభుత్వం చేయూత నివ్వాలి.

**13. తీవ్ర మాంద్య పరిస్థితులలో సంక్షేమ రాజ్యం అన్న భావన కింద చేపట్టిన వివిధ చర్యలు పేర్కొనండి. రష్యాలో చేపట్టిన సంస్కరణలకూ, వీటికీ ఉన్న పోలికలు, తేడాలను పేర్కొనండి.**

తీవ్ర మాంద్య పరిస్థితులలో సంక్షేమ రాజ్యం అన్న భావన కింద చేపట్టిన చర్యలు వివిధ దేశాల్లో ఈ విధంగా ఉన్నాయి.

i. అమెరికాలో అప్పటి అధ్యక్షుడు రూస్‌వెల్ట్ కొత్త ఒప్పందాన్ని (New deal) పకటించారు.

ii. దీని ప్రకారం మాంద్యానికి గురైన వారికి పునరావాసం, ఆర్థిక సంస్థలకు సంస్కరణలు ప్రకటించారు.

iii. సామాజిక భద్రతా విధానాన్ని ప్రవేశపెట్టారు.

iv. పదవీ విరమణ పింఛను, నిరుద్యోగ భీమా, వికలాంగులకు, తండ్రి లేని కుటుంబాల లో అవసరమున్న పిల్లలకు సంక్షేమ ప్రయోజనాలు సమకూరాయి.

v. బ్రిటన్‌లో కూడా నిరుద్యోగ బీమా, వృద్ధాప్య పింఛను, నిరుద్యోగ భృతి, అనారోగ్యానికి ఖర్చులు, ఆరోగ్య పథకాలు, శిశు సంరక్షణ వంటి చర్యలు తీసుకున్నారు.

vi. ప్రజలందరికి కనీస జీవనస్థాయి, ఆరోగ్యం, గృహవసతి, విద్య, శిశు, వృద్ధాప్య సంరక్షణ అంశాలను ప్రాధాన్యత ఇచ్చారు.

రష్యాతో పోలికలు:

**రష్యా విప్లవం తర్వాత అక్కడ కూడా ఇలాంటి చర్యలు చేపట్టారు.**

i. ధరలను నియంత్రించి కర్మాగారాలు, బ్యాంకులను జాతీయం చేశారు.

ii. భూమిని ప్రభుత్వ స్వాధీనం చేసుకొని పునః పంపిణీ చేశారు.

iii. ఆర్థిక అసమానతలు, వివక్ష లేని సమాజాన్ని ఏర్పాటు చేయడానికి రష్యా ప్రయత్నించింది.

తేడాలు:

i. రష్యా పై చర్యలను ఆర్థిక మాంద్యం రాక పూర్వమే చేపట్టగా, మిగత దేశాలు ఈ చర్యలను ఆర్థిక మాంద్యం వచ్చిన తరువాత అమలుచేసాయి.

ii. అందువల్ల రష్యా ఆర్థిక మాంద్య ప్రభావానికి గురుకాలేదు.

**నాజీ జర్మనీల చేతిలో యూదులు ఏవిధమైన వేధింపులకు గురయ్యారు? ప్రతి దేశంలోను కొంతమందిని తమ పత్యేక గుర్తింపు కారణంగా వేరుగా చూస్తున్నారా?**

933 మార్చి 3న ఆమోదం పొందిన ఎనేబ్లింగ్ యాక్ట్ తో జర్మనీలో నియంతృత్వం ఏర్పడింది. దీని ద్వారా హిట్లర్ నియంతగా మారి నాజీపార్టీ తప్ప మిగిలిన పార్టీలు, కార్మిక సంఘాలను నిషేధించారు. ముఖ్యంగా యూదులను తీవ్రంగా వేధించారు.

i. అల్ప సంఖ్యాకులైన యూదులను ఎటువంటి కారణం లేకుండానే అరెస్టు చేసి హింసించారు.

ii. నిర్బంధ శిబిరాలకు తరలించి విచక్షణారహితంగా హింసించారు.కొంత మందిని దేశం నుంచి బహిష్కరించారు.

iii. రెండో ప్రపంచ యుద్ధకాలంలో దాదాపు 6 కోట్ల మంది యూదులను నిర్దాక్షిణ్యంగా చంపించారు.

iv. ఆష్విట్జ్ వంటి హత్యా కేంద్రాలలో యూదులను గదులలోకి పంపి దాంట్లోకి గ్యాస్ పంపి చంపేసే వాళ్ళు.

సమకాలీన దృక్కోణం

i. ఈ నాటి ప్రపంచంలో ఇలాంటి సంఘటనలు చాలా వరకు తగ్గాయి.

ii. ఇంతటి ఘోరమైన చర్యలు కానరావు.

iii. అయితే కొన్ని ప్రాంతాలలో ముఖ్యంగా దక్షిణాఫ్రికలో నల్ల జాతీయులపైన అమెరికాలో నీగ్రోలపైన వివక్షాపురిత దాడులు జరుగుతున్నాయి

iv. అఫ్ఘనిస్తాన్‌లో తాలిబన్లు శత్రు దేశలవారిని పట్టుకొని నిర్దాక్షిణ్యంగా హింసించి చంపుతన్న సంఘటనలు జరుగుతున్నాయి.

Prepared by:

**Rambabu Sunkari**

SA(SS)

ZPHS, Garudabilli

Vizianagaram Dt


www.digitalsocialteacher.in